# వింటివా...
# ఏడుకొండల వెంకటేశ!

## సామాజిక శతకం



**రావి రంగారావు**

# వింటివా ఏడుకొండల వెంకటేశ!

**(సామాజిక శతకం)**


**డా॥ రావి రంగారావు**



**సాహితీ మిత్రులు**

**రి.నెం. 203/201, స్థాపితం : 1981**
**20/151-1, మోనికా రెసిడెన్సీ**
**చిలకలపూడి, మచిలీపట్నం - 521 002.**
**Cell : 9247581825**



**వింటివా ఏడుకొండల వెంకటేశ!** (శతకం)

**Vintivaa Edukondala Venkatesa!**



**డా॥ రావి రంగారావు**

**Dr. Raavi Ranga Rao,** M.A., M.Ed., M.Phil., Ph.D., D.D.E., SLET.,

20/151-1, Monica Residency, Kobbari Thota,
Chilakalapudi, Machilipatnam - 521 002.

**Cell : 9247581825**
**E-mail : raavirangarao@gmail.com**
**Website : ravirangarao.com**
**Blog : ravirangarao.blogspot.com**



ప్రచురణ :

**సాహితీ మిత్రులు, మచిలీపట్నం**

**Saahithee Mitrulu, Machilipatnam**

ప్రచురణ సంఖ్య : 88

ప్రథమ ముద్రణ : **జూలై 2012**

వెల : ***రూ. 40/-***

ప్రతులు : 500

డి.టి.పి. : ఎమ్. మురళీకృష్ణ

ప్రతులకు :

**డా॥ రావి రంగారావు**
20/151-1, మోనికా రెసిడెన్సీ
చిలకలపూడి, **మచిలీపట్నం - 521 002.**
ఫోన్ : 9247581825



**ఈ మొర...**

**ఏడో కొండవాడికి కాదు-**

**ఏడుకొండలవాడికి...**



ఎండలు మండగ, అరవై
నిండిన ఈ వయసులోన నే బయటకు పో
కుండ రచించితి శతకము
కొండలరాయనికి విప్పుకొనుచున్ మనసున్...

**- రావి రంగారావు**

చిలుమూరు

శ్రీరామ రూరల్ అకాడమీ కుటుంబానికి

కృతజ్ఞతలతో...





శ్రీమతి కె. కృష్ణకుమారి



శ్రీ కె. తులసీ విష్ణుప్రసాద్



శ్రీమతి కె. ఉమ



శ్రీ కె. ఎమ్. రమణ



శ్రీమతి కె. హిమబిందు



శ్రీ కె. రాజశేఖర్



శ్రీమతి కె. స్వరూపరాణి

# వింటివా ఏడుకొండల వెంకటేశ!

నిన్ను వర్ణించినారలు అన్నమయ్య
లెందరో, కొత్త రీతి దర్శింపనిమ్ము, 1
ఈ సమాజములోన కన్పింతు వీవు!
వింటివా ఏడుకొండల వెంకటేశ!

సంఘమున చీకటుల దార్లు సాగుచుండె
2 మనసులో బాధ లెన్నియో మరుగుచుండె
చెప్పుకొన కావలెన్ మంచి స్నేహితుండు-
వింటివా ఏడుకొండల వెంకటేశ!

వినదు పోలీసుస్టేషను, వినదు కోర్టు,
వినదు సంఘము నాగోడు, వినదు ప్రభుత, 3
వినెదువా డొక్కడవె నీవు విపులముగను-
వింటివా ఏడుకొండల వెంకటేశ!

జనులతో సంతసము పంచుకొనుటకైన
4 గుండె దిగులు భారము దించుకొనుటకైన
భాష లన్నిటిలో మాతృభాష లెస్స-
వింటివా ఏడుకొండల వెంకటేశ!



దివ్వె కాంతిని సూర్యుడే తెలుపగలడు,
చెరువు సహకారమును నది చెప్పగలదు 5
మనిషి వ్యక్తిత్వ మొక మహామనిషి కెరుక-
వింటివా ఏడుకొండల వెంకటేశ!

సులభముగ మొల్చి చెడు గడ్డి బలియుచుండు,
6 పంట వర్ధిల్లు రైతుల బహుళ శ్రమకు,
విలువలను పెంచుటకు శ్రమ సలుపవలయు-
వింటివా ఏడుకొండల వెంకటేశ!

మద్య మమృతమై ప్రభుతలు మనుచునుండె,
మద్యము విషమై కాపురాల్ మండుచుండె, 7
మద్య మను పెనుమత్తులో మనసు చచ్చె-
వింటివా ఏడుకొండల వెంకటేశ!

తాగునీటిని కలుషాల తగులబెట్టి
8 మంచినీ రమ్ముచున్నారు మాయగాళ్ళు,
మంచి మనసులు అమ్మెడు 'మార్కె'టేది!
వింటివా ఏడుకొండల వెంకటేశ!

దళిత దళితేతరులు నేడు కలియుచుండ
దళిత కవి వచ్చి గాయాలు త్రవ్వుచుండె, 9
మాడు పుండును కెలికెదు వాడు కవియె!
వింటివా ఏడుకొండల వెంకటేశ!

ప్లాటులుగ మారుచున్నవి పంటచేలు
10 చెరువు లన్నియు మేడలై పెరిగిపోయె,
కరువు రక్కసి పట్టి పీకంగ నుండె-
వింటివా ఏడుకొండల వెంకటేశ!

నరుడు చనిపోవు చివరి క్షణమ్ము వరకు
మెదడు కణములు జీవించి మెరయుచుండు
అందుకే "బుర్ర ముఖ్యము" అనిరి బుధులు- 11
వింటివా ఏడుకొండల వెంకటేశ!

పూర్వ మరుదుగా "పౌడరు" పూసుకొనిరి,
ముఖములే కాదు- మానసములకు కూడ
12 "పుల్లు మేకప్పు" లెక్కువై పోయె నేడు-
వింటివా ఏడుకొండల వెంకటేశ!



పూర్ణ వ్యక్తిత్వ గత పాఠ్య పుస్తకాలు
పరిమళము లున్న చిన్నారి విరుల సరులు, 13
లావుగా పెద్ద "ప్లాస్టిక్కు" పూవు లిపుడు-
వింటివా ఏడుకొండల వెంకటేశ!

చల్లగాలి గిట్టదు, అట్లె చల్లనీరు...
గిట్టదట దుంప, వంకాయ గిట్టదంట!
14 డబ్బు గిట్టనివా డొకండైన గలడె!
వింటివా ఏడుకొండల వెంకటేశ!

నీవు ఆర్జించి పెట్టుకో నిలువుటెత్తు!
నిన్ను మించి ఎత్తుకుపోవు నిధులు వలదు,
'గాలి' ఆడక మునిగిపోగలవు నీవు! 15
వింటివా ఏడుకొండల వెంకటేశ!

కమ్మని బ్రతుకు అత్యాశ కంపమీద
పరచగాబోకు-చిరిగిపోవచ్చు నెపుడొ!
16 బ్రతికి నన్నాళ్ళు ముదులతో బ్రతకనేల!
వింటివా ఏడుకొండల వెంకటేశ!

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1063](http://kinige.com/kbook.php?id=1063)**

* * *